క్లుప్తంగా

అవార్డులు గ్రామాల ఐక్యతకు నిదర్శనం

ప్రజాప్రతినిధులకు మంత్రి హరీశ్‌రావు అభినందనలు



మంత్రి హరీశ్‌రావును కలిసిన అవార్డు గ్రహీత గ్రామాల ప్రతినిధులు

సిద్దిపేటజోన్: సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలకు అవార్డులు రావడం సంతోషంగా ఉందని, గ్రామాల ఐక్యతకు నిదర్శనంగా అవార్డులు వచ్చాయని, ఇదే స్ఫూర్తితో జిల్లాలోని గ్రామాల్లోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ దత్తత గ్రామం ఎర్రవల్లి, మంత్రి హరీశ్‌రావు దత్తత గ్రామం ఇబ్రహీంపూర్, బంజేరుపల్లి, ఇర్కోడ్ గ్రామాలకు పురస్కారాలు రావడంపై ఆయన తన అధికారిక ట్విట్టర్ ద్వారా అభినందించారు. అదేవిధంగా గురువారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన గ్రామాల ప్రతినిధులను అభినందించారు. సిద్దిపేట జిల్లాలో పలు గ్రామాలకు రాష్ట్ర స్థాయి అవార్డులు రావడం ఆయా గ్రామ ప్రజల భాగస్వామ్యం, ఐక్యత, ప్రజాప్రతినిధుల పనితీరుకు నిదర్శనమని సంతోషం వ్యక్తం చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



మంత్రితో పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

సిద్దిపేటజోన్: నియోజకవర్గ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు సూచించారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ యాదగిరితో పాటు పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రవి, పోశయ్య, లింగస్వామి, యాదగిరి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి స్థల వితరణ

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ అభివృద్ధికి బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన ఐలేని శ్రీనివాస్‌రెడ్డి నానమ్మ–తాతయ్య రామవ్వ సీతారాంరెడ్డిల జ్ఞాపకార్థం గురువారం 30 గుంటల వ్యవసాయ భూమిని ఆలయ కమిటీకి అందజేశారు. గుట్ట చుట్టూ వాహనాలు, రథాన్ని తిప్పేందుకు భక్తులకు సౌకర్యంగా ఉండాలని సుమారు 50లక్షల విలువ చేసే వ్యవసాయ భూమిని విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి భూమిని ఇచ్చినందుకు గ్రామస్తులు, భక్తులు శ్రీనివాస్‌రెడ్డిని అభినందిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాములు, డైరెక్టర్లు, నాయకులు ఓదేలు, చంద్రయ్య, మల్లేశం, పోచయ్య, మహేందర్‌రెడ్డి, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.


నాన్ స్పౌస్ మండల కమిటీ ఎన్నిక



కమిటీ సభ్యులు

నంగునూరు(సిద్దిపేట): నాన్ స్పౌస్ నంగునూరు మండల టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా గడీల శ్రీకాంత్, కోకన్వీనర్‌గా బట్ట బాలకిషన్, కోశాధికారిగా బొజ్జ చంద్రకాంత్, జిల్లా కౌన్సిలర్లుగా రామ్‌గోపాల్‌రెడ్డి, అబేదా బేగం ఎన్నికయ్యారు.

వార్డు అభివృద్ధే లక్ష్యం



ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న కౌన్సిలర్ దేవలక్ష్మి

దుబ్బాక: వార్డు అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తామని 2వ వార్డు కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మిసంజీవరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డులో గల మహిళా సమాఖ్య భవనంలో పావుల వడ్డీ రుణాలకు మాఫీ అయిన డబ్బులు బ్యాంక్‌లో జమ కావడంతో ప్రొసీడింగ్ కాపీలను మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్పీలు లావణ్య, తదితరులున్నారు.

వైభోగం.. రాములోరి కల్యాణం

- కనుల పండువగా శ్రీరామనవమి వేడుకలు
- ఆలయాల్లో మార్మోగిన రామనామం
- తరలివచ్చిన భక్తజనం



హుస్నాబాద్: కల్యాణానికి హాజరైన భక్తులు

చిన్నకోడూరు(సిద్దిపేట): శ్రీరామనవమి పురస్కరించుకొని మండలంలోని చంద్లాపూర్‌లోని హనుమాన్ ఆలయంలో గురువారం జరిగిన కల్యాణ వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్‌రోజాశర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గజ్వేల్‌రూరల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం జరిగిన కల్యాణోత్సవాల్లో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా గజ్వేల్ పట్టణంలోని సీతారామ ఉమామహేశ్వరాలయంలో గజ్వేల్ మున్సిఫ్‌కోర్టు జడ్జి ప్రియాంక ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామకోటి భక్తసమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు ఆవాలతో 8అడుగుల శ్రీరాముడి రూపాన్ని చిత్రించి భక్తిని చాటుకున్నాడు.

హుస్నాబాద్: పట్టణంలోని శివభక్త మార్కండేయ ఆలయంలో మున్సిపల్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత సీతారామచంద్రస్వామికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు.

చేర్యాల(సిద్దిపేట): పట్టణంలోని వేణుగోపాల స్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణిశ్రీధర్‌రెడ్డి దంపతులు, అర్చకులు శేషాచార్యులు, రాజుస్వామి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: రామచంద్రుడి జీవితం అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. పట్టణంలోని వీరాంజనేయ ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వనితభూంరెడ్డి దంపతులు పాల్గొని పూజలు చేశారు.

వర్గల్(గజ్వేల్): నాచగిరి క్షేత్రంలోని సీతారాములను రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి సాదర స్వాగతం పలికారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు.

దుబ్బాక: దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన కల్యాణ ఉత్సవానికి ఎమ్మెల్యే రఘునందన్‌రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. రాయపోల్ మండలంలోని ఎల్కల్ గ్రామంలో చిన్నారుల వేషాధారణ, నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

దుబ్బాకటౌన్/దుబ్బాకరూరల్: ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పోతారం హనుమాన్ ఆలయం వద్ద జరిగిన సీతారాముల కల్యాణ ఉత్సవంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి మంజుల దంపతులు పాల్గొని కల్యాణం జరిపించారు.



దుబ్బాకటౌన్: కల్యాణంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి మంజుల దంపతులు



జగదేవ్‌పూర్(గజ్వేల్): చాట్లపల్లిలో కొలువుదీరిన సీతారాములు



హుస్నాబాద్‌రూరల్: పొట్లపల్లిలో..



బెజ్జంకిలో..



మర్కూక్(గజ్వేల్): అంగడికిష్టాపూర్‌లో..



దుబ్బాక: సీతారామస్వామి, హనుమాన్ వేషాధారణలో చిన్నారులు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



సిద్దిపేటరూరల్: రాఘవాపూర్‌లో హోమం నిర్వహిస్తున్న దృశ్యం



చిన్నకోడూరు(సిద్దిపేట): రామునిపట్లలో..



కొండపాక(గజ్వేల్): ఆరెపల్లిలో..



చిన్నకోడూరు(సిద్దిపేట): చంద్లాపూర్‌లో పూజలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ దంపతులు



దుబ్బాక:దౌల్తాబాద్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు



హుస్నాబాద్: పట్టువస్త్రాలు తీసుకొస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకట్ దంపతులు



నంగునూరు(సిద్దిపేట): స్వామివారి కల్యాణం జరిపిస్తున్న దృశ్యం



గజ్వేల్‌రూరల్: నల్లవాగు హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



కొమురవెల్లి(సిద్దిపేట): గౌరాయపల్లిలో స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



చేర్యాల(సిద్దిపేట): కల్యాణ వేడుకల్లో చైర్‌పర్సన్ స్వరూపారాణిశ్రీధర్‌రెడ్డి దంపతులు



గజ్వేల్‌రూరల్: క్యాసారం శివాలయంలో కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి



గజ్వేల్‌రూరల్: గజ్వేల్ ఉమామహేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న జడ్జి ప్రియాంక



వర్గల్(గజ్వేల్): మజీద్‌పల్లిలో..



మిరుదొడ్డిలో..



ములుగు(గజ్వేల్): మండల కేంద్రంలో

దళిత కార్యకర్తలపై చిన్నచూపు సరికాదు



నర్సింలుకు పార్టీ కండువా కప్పుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాకరూరల్: ఎమ్మెల్యే రఘునందన్‌రావు దళిత కార్యకర్తలను చిన్నచూపు చూస్తున్నాడని, పార్టీ కార్యకర్తలను గుర్తించడం లేదనే ఆవేదనతోనే బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నానని బీజేపీ దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు ఆరోపించారు. గురువారం మండలంలోని పోతారం గ్రామంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నివాసంలో ఆయన బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డి నర్సింలుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ.. ఉపఎన్నికల్లో మాయమాటలు చెప్పి గెలిచి ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు దుబ్బాకకు పట్టిన దరిద్రమని ఎద్దేవా చేశారు. భూంపల్లిని మండలం చేసింది దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి అని గుర్తుచేశారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు తాను చేశానని గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, బక్కి వెంకటయ్య, కిషన్, సురేశ్, కృష్ణ, స్వామి, శ్రీనివాస్, కుమార్, బుచ్చయ్య, వెంకటేశం, దుబ్బరాజం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



విద్యార్థులతో ఎస్‌ఐ నారాయణగౌడ్, తదితరులు

మద్దూరు(హుస్నాబాద్): ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నాటి నుంచి నేటి వరకు విద్యావేత్తలతో పేరుగాంచిన గ్రామం లద్నూర్ అని, ఈ గ్రామం నుంచి ప్రతి ఇంట్లో ఉన్నత చదువులు చదివిన వారు ఉంటడం గొప్ప విషయమని మద్దూరు ఎస్‌ఐ నారాయణగౌడ్ అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని లద్నూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాశికంటి రామదాసు లక్ష్మమ్మ ట్రస్ట్ చైర్మన్ పాశికంటి వెంకటరమణ రూ.లక్ష విలువ గల క్రీడా సామగ్రిని పాఠశాలకు విరాళంగా అందించారు. విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తున్న హెచ్‌ఎం రవీందర్, ఉపాధ్యాయులు హరిప్రసాద్, ఉపేందర్, విష్ణుమూర్తిలను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో నర్సింహారెడ్డి, సర్పంచ్ జీడికంటి సుదర్శన్, ఎంపీటీసీ సమ్మయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ కుమారస్వామి, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ కనకరాజు పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని రామవరం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్సై తాండ్ర వివేక్, సర్పంచ్ వనపర్తి స్వప్ననరేశ్, ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లింగాల సాయిన్న, ఉపాధ్యాయులు రమేశ్, నోముల చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

వర్గల్ విద్యాసరస్వతీ క్షేత్రంలో పూజలు



సరస్వతీ క్షేత్రంలో హుస్నాబాద్ విద్యార్థులు

హుస్నాబాద్: ఏప్రిల్ 3వ తేదీ నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో గురువారం పట్టణంలోని నవ భారత్ హైస్కూల్ విద్యార్థులు వర్గల్‌లోని సరస్వతీ పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. పరీక్షా ప్యాడ్‌లు, పుస్తకాలను సరస్వతీ దేవి వద్ద ఉంచి పరీక్షల్లో మంచి మార్కులు రావాలని వేడుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రవి, ప్రిన్సిపాల్ వినీశ్, ఇన్‌చార్జ్ జయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనుల పండువగా శోభాయాత్ర



ఆకట్టుకుంటున్న వేషధారణలు

సిద్దిపేటజోన్: శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో శ్రీరామనవమి శోభాయాత్ర కనుల పండువగా జరిగింది. భారీ శ్రీరామచంద్రుడి విగ్రహాన్ని పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. స్థానిక పాత వేంకటేశ్వర ఆలయం నుంచి మొదలైన శోభాయాత్ర లాల్ కమాన్, సుభాష్ రోడ్, పాత బస్టాండ్, ఆంధ్రాబ్యాంక్, వివేకానంద చౌరస్తా మీదుగా శివాజీ చౌక్ వద్దకు చేరుకుంది. శ్రీరామనామంతో పట్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. విచిత్ర వేషధారణలతో, పులుల నృత్యాలు, సీతారామ ఆంజనేయ వేషధారణలతో కళాకారులు సందడి చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి యువత శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకోవాలి

ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ



కల్యాణ మహోత్సవంలో అశోక్‌తేజ, తదితరులు

మద్దూరు(హుస్నాబాద్): ఒక కొడుకుగా, అన్నయ్యగా, భర్తగా, స్నేహితుడిగా, తండ్రిగా, రాజుగా ఇలా ఏ విధంగా తీసుకున్న అందరికీ ఆదర్శంగా నిలిచిన శ్రీరామచంద్రుడిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత, ప్రజలు ముందుకు సాగాలని ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. మండల పరిధిలోని లద్నూర్ గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, కల్యాణం చూసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అశోక్‌తేజ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం సీతారాముల కల్యాణం నిర్వహిస్తూ మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుంటున్నామన్నారు. ఇది శుభసూచికం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జీడికంటి సుదర్శన్, ఉపసర్పంచ్ కుమారస్వామి, ఎస్‌ఐ నారాయణ గౌడ్, ఆలయ అర్చకులు రాజేశ్‌శర్మ, రాధాకృష్ణశర్మ, ఆలయ నిర్వాహకులు బోడిగం సిద్దారెడ్డి, బీజేపీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ బండ్ల శ్రీను, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మనోజ్‌కుమార్, నాయకులు వెంకటరమణారెడ్డి, పద్మారెడ్డి, కనకరాజు, కర్రె వీరయ్య, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్: తెలంగాణలో అధికారంలోకి రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. గురువారం రాత్రి దుబ్బాక పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో అక్బర్‌పేట–భూంపల్లి మండలం పోతారెడ్డిపేటకు చెందిన వివిధ పార్టీలకు చెందిన కర్రోల ప్రవీణ్, మాడబోయిన రవి, ప్రశాంత్, సాయికుమార్, స్వామి, అశోక్, అనిల్‌తో పాటు 50 మంది బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబ పాలనపై తెలంగాణ ప్రజలు విసుగు చెందారని, వచ్చే ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెప్పేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు ఎన్ని కథలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎన్ని డ్రామాలు వేసిన ప్రజలు బీజేపీనే గెలిపిస్తారన్నారు. నియోజకవర్గ అభ్యున్నతికి తాను చేస్తున్న కృషిని చూసి పార్టీలోకి పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత న్యాయం చేస్తామన్నారు.